# ధనుస్సు రాశి - 2013 సంవత్సరములో మాస ఫలితాలు

## నవంబరు23 -డిసెంబరు21 మధ్యలో జన్మించిన వారు ఈ రాశికి చెందిన వారు.

**2013 : జనవరి : –** మీ వ్యక్తిగత విషయములను బయటకు వెల్లడి చేసే వ్యక్తులతో జాగ్రత్తగా ఉండుట మంచిది. ఆలోచనలతో మీ మనస్సును ఆందోళనకు గురి చేయకండి పెద్దలతో సంభాషించునప్పుడు.. సంయమయమును పాటించండి. ఆర్థిక సంబంధిత విషయముల మీద. మీ దృష్టిని కేంద్రీకరించ వలసి వస్తుంది. వృత్తి యందు బాధ్యతలు అధికమగుట వలన శరీరము అలసటకు గురి అవుతుంది. శుభకార్యములకు బహుమతులకు చందాలకు, ధనమును అధికముగా ఖర్చు చేయవలసి వస్తుంది. కాంట్రాక్ట్లు, ఉత్తర్వులు, ఆర్డర్స్ను ప్రభుత్వము నుండి అందుకుంటారు. దూరప్రాంతములలో ఉన్న బంధువులు మీ ఇంటికి రావచ్చును. కుటుంబ సభ్యుల సౌఖ్యమునకు అవసరమైన వస్తువులను ఏర్పాటు చేస్తారు. ఏ కార్యక్రమమును చేపట్టినా అటంకములు లేకుండా కొనసాగుతాయి. ఆర్థిక సంస్థలను నడిపే వారు నష్టములను చవిచూడవలసి ఉంటుంది. నిత్యమూ, అష్టమూలికా తైలముతో దీపారాధనమును చేయుట, నాగ సింధూర ధారణమును చేయుట శ్రేయస్కరమగును. మెడలో అష్టముఖీ రుద్రాక్ష ధరించండి. ప్రజాక్షణ ఏర్పడి ఉపయోగపడుతుంది.

**2013 : ఫిబ్రవరి : –** మీరు చేయాలి అనుకున్న కార్యక్రమములను వెంటనే అమలచు చేయుట కార్యాలయము నందు, రహస్య సంభాషణలను జరుపుట, మానసిక ప్రశాంతతను కోల్పోవుటయు జరుగుతుంది. కార్పొరేషన్స్, మున్సిపాల్టీస్, పంచాయతీలతో లావాదేవీలను జరుప వలసి ఉంటుంది. ఉన్నతాధికారుల నుండి అవసరమైన సహాయము అందకపోవచ్చును. ఆత్మీయులతో కలిసి పుణ్యక్షేత్ర సందర్శనమును చేసి కొంటారు. ముఖ్యమైన పనులకు కావలసిన వాహన సౌకర్యము లభించక ఇబ్బందిని పడవలసి వస్త్రాలంకరణకు, అవసరమైన వాటికి, ధనమును అధికముగా ఖర్చు చేస్తారు. పెద్దలతో సంభాషణలను జరుపునప్పుడు మీరు సంయమయమును పాటించండి. ఉద్యోగము, వ్యాపారము, ఆరోగ్యము, ధన వ్యవహారములలో వున్న సమస్యలు ఈ మాసములో కూడా కొనసాగుతాయి. మీరంటే ఇష్టములేని వ్యక్తులు, మిమ్ములను నిందారోపణలకు గురి చేస్తారు. సంతానము అన్ని విషయములలోను విజయమును పొందుట, ఆరోగ్యము కుదుట పడుట మీకు ఆనందమును కలుగ జేస్తుంది. నిత్యం..అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం వలన అనుకూల వాతావరణం ఏర్పడుతుంది.

**2013 : మార్చి : –** విద్యా సంబంధిత విషయములకును, ఉద్యోగ దరఖాస్తులను చేయు ప్రయత్నములకు మంచి ఫలితములు వస్తాయి. అంతము లేని ఆలోచనలతో మీ మనస్సు ఆందోళనలకు గురి కావచ్చును. దూరప్రాంతముల నుండి వచ్చే వార్తల వలన మీ కార్యక్రమములు సానుకూల పడతాయి. ఆత్మీయులతో కలిసి విందు, వినోదములలో పాల్గొంటారు. దైవానుగ్రహము లభించుట వలన మీరు ఏ కార్యక్రమములను చేపట్టినా ఎట్టి ఆటంకములు లేకుండా కొనసాగుతాయి మీరు అనుకున్న పనిని సాధించి విజయమును, లబ్దిని పొందగలుగుతారు. వ్యాపార రీత్యా ప్రయాణించ వలసిన పనులను వాయిదా వేయుట మంచిది. ప్రభుత్వము నుండి రావలసిన బిల్స్, చెక్స్, క్లెయిమ్లు సమయమునకు అందకపోవుట వలన ఋణములను చేయవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. ఉద్యోగ వ్యాపార సంబంధ కార్యక్రమములకు ఆటంకములు ఎదురైననూ నెమ్మదిగా సానుకూల పడతాయి. శత్రువులుగా ఉన్న వ్యక్తులు సహాయమును చేయుట మీకు ఆశ్చర్యమును కలుగజేస్తుంది. మేధో దక్షిణామూర్తి రూపు ధరించడం వలన సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకో గలుగుతారు. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించండి, నవగ్రహ దోషాలను నివృత్తి చేసుకోగలుగుతారు.

www.mulugu.com

**2013 : ఏప్రిల్ : –** వృత్తి ఉద్యోగ పరమైన ప్రణాళికలను వెంటనే అమలు పరచుట వలననే లాభమునూ చేకూరుతుంది. స్థిరాస్తుల కొనుగోలుకు ఋణమును చేయవలసి వస్తుంది. పెద్దల దీవెనలను పొందుట వలన కొన్ని కార్యక్రమములు నెరవేరుతాయి. నూతనముగా చేపట్టే కార్యక్రమములను వాయిదా వేయుటయే మంచిది. కార్యాలయము నందు క్రొత్త సిబ్బందితో పరిచయమును పొందుతారు. శారీరక సౌఖ్యమునకు విలువైన వస్తువులను ఏర్పరచుకుంటారు. భూమి సంబంధిత తగాదాలను త్వరితగతిన పరిష్కరించు కొనుట మంచిది. ఆర్థికముగా పరిస్థితులు మెరుగవుతాయి. చర్చలు, ఇష్టాగోష్ఠులు, సమావేశములు మొదలగు వాటితో క్షణము తీరిక లేకుండానే సమయమును గడుపుతారు. కళా,సాహిత్య,సాంస్కృతి రంగములలోన ఉన్న వారికి మంచి గుర్తింపు లభిస్తుంది. వ్యాపార లావాదేవీల యందు తగు జాగ్రత్తలను పాటించుట మంచిది. శారీరక అలంకరణ వస్తువులను కొనునపుడు తగుజాగ్రత్తలు పాటించాలి. అష్టమూలికా తైలముతో నిత్యము దీపారాధనమును చేయుట, నాగ సింధూరమును ధరించుట చాలా శ్రేయస్కరము.

**2013 : మే : –** సమాజములో పలుకుబడి, గౌరవ-ప్రతిష్ఠలు గల వ్యక్తుల సహకారము లభించుట వలన లాభము చేకూరుతుంది. ఉద్యోగము నందు బదిలీకి పెట్టుకున్న అభ్యర్ధన అనుకూలిస్తుంది. మిత్రుల నుండి మీరు ఆశించిన సహాయమును పొందగలుగుతారు. సంస్థలలో పనిచేసే వారికి,యజమానులకు లాభము చేకూరు అవకాశములు గోచరిస్తున్నాయి. ఈ మాసములో ఎప్పుడైనా కుటుంబ సభ్యులతో కలసి సమయమును ఆనందముగా గడుపుతారు. బంధువుల గృహములో జరిగే శుభకార్యములకు హాజరవుతారు. ఆర్థికముగా

పరిస్థితి మెరుగవుతుంది. ఆరావళి కుంకుమతో మహాలక్ష్మి అమ్మ వారిని అర్చించుట వలన, సరస్వతీ తిలకము ధరించుట మరింత మేలు కలుగుతుంది.

**2013 : జూన్ : –** మీ అభిప్రాయములను కొన్ని సలహాలను అమలు పరచుట వలన భాగస్వాములు లాభములను పొందగలుగుతారు. ఆహారమును స్వీకరించుట యందు తగిన జాగ్రత్తలను పాటించండి. ఆధ్యాత్మిక కార్యక్రమములకు, శుభకార్యములకు, ధనమును బాగా ఖర్చు చేయవలసి వస్తుంది. మీ గురించి చెడుగా ప్రచారమును చేసే వ్యక్తులకు దూరముగా ఉండుట మంచిది. గతములో మీరు పోగుట్టుకున్న ఉద్యోగమును తిరిగి పొందగలుగుతారు. సంతానము యొక్క విద్యా విషయముల మీద మీ దృష్టి కేంద్రీకరిస్తారు. మీరు నిర్లక్ష్యముతో పోగొట్టుకున్న వస్తువులు కనబడక పోవచ్చును. మీరు చేపట్టే కార్యక్రమములకు చిన్న, చిన్న ఆటంకములు, ఎదురు కావచ్చును. సంప్రదింపులు, సందర్శనలు, విచారణలు సంభాషణలు మొదలగునవి అనుకూలిస్తాయి. మూఢ నమ్మకములను వదిలిపెట్టి కొన్ని కార్యక్రమములను చేపట్టవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారములను గురించి పెద్దలతో సంభాషించునప్పుడు సంయమమును పాటించండి. ఆత్మీయులతో కలిసి పుణ్యక్షేత్రములను దర్శించుకుంటారు. అష్టమూలికా తైలంతో లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయండి. ఇది చెప్పదగిన సూచన.

**2013 : జూలై : –** గృహ నిర్మాణము, భూమి కొనుగోలు మొదలైన విషయములు నెమ్మదిగా సానుకూల పడతాయి. చాలా కాలముగా పరిష్కారము గాని ఆర్థిక సమస్య ఈ మాసములో నెరవేరుతుంది. మీ మాటకు మంచితనమునకు బంధువులలో మంచి పేరు లభిస్తుంది. మీరు " లాభము వస్తుంద"ని చేపట్టిన వ్యాపారములో నష్టములను చవి చూడవలసి వస్తుంది. వ్యాపార సంబంధమైన కాగితములు, డాక్యుమెంట్‌లు మొదలగునవి అందుతాయి. మిత్రుల సహకారము లభించుట వలన మీకుతెలియని ఏవో కొన్ని విషయములను తెలుసుకుంటారు. దూరప్రాంతములలో నున్న వ్యక్తుల నుండి బహుమతులు, విలువైన వస్తువులు వస్తాయి. వృత్తి రీత్యా మీరు చేసే ప్రయాణములు అనుకూలిస్తాయి. వ్యాపార నిమిత్తము ఆర్థిక సంస్థలను ఆశ్రయించవలసి వస్తుంది. దూర ప్రాంతములయందు. ఉన్న బంధువులు మీ ఇంటికి వచ్చే సూచనలు గోచరిస్తున్నాయి. ఆర్థిక పరిస్థితులు మెరుగు పడుట వలన సమయమును ఆనందముగానే గడుపుతారు. మీ అభిప్రాయములను,సలహాలను అమలు పరచుట వలన సమయమును ఆదా చేసికొని సౌకర్యమును పొందుతారు. సిద్ధ గంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అర్చించడటం వలన మేలు జరుగుతుంది.

**2013 : ఆగస్టు : –** మీరు ధైర్యముతో తీసికొన్న నిర్ణయము సరియైనదే గావున లాభము చేకూరుతుంది. మీరు ఎదురు చూస్తున్న ఉత్తర్వులు ఈ మాసములో ఎప్పుడైనా అందవచ్చును. సినీ కళాకారులకు, గాయకులకు పురస్కారములు లభిస్తాయి. శుభకార్యముల కొరకు చేయు ప్రయాణములు సానుకూల పడతాయి. వ్యాపారమునందు మీకు తెలియకుండానే కొన్ని రహస్య కార్యకలాపములు జరుగుతాయి. పెద్దలతోటి సంభాషించునప్పుడు సంయమనమును పాటించండి. కుటుంబ అవసరములకు ఋణమునుచేయవలసిన పరిస్థితులు గోచరిస్తున్నాయి. చెడుగా ప్రచారములను చేసే వ్యక్తులకు దూరముగా ఉండండి. కొన్నివ్యవహారములలో, చాలా కఠినముగా వ్యవహరించవలసి ఉంటుంది. అమ్మకములు, కొనుగోలుల లావాదేవీలలో సంయమనమును పాటించండి. చిన్ననాటి మిత్రులను కలుసుకొని గత స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకుంటారు. మీ వలన సహాయమును పొందిన వ్యక్తులు అవసరమైనప్పుడు అందుబాటులో ఉండక పోవచ్చును. నాగ సింధూర ధారణమును చేయుట వలన మేలు జరుగుట తథ్యము!

**2013 : సెప్టెంబరు : –** సభలకు, సమావేశములకు, ఆహ్వానములను అందుకుంటారు. విద్యారంగములోని వారు శ్రమకు తగిన ఫలితమును అందుకుంటారు. స్త్రీలు, వస్త్రములు ఆభరణములను గురించి శ్రద్ధను వహిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమములలో దైవ సంబంధితమైన కార్యక్రమములలో చురుకుగా పాల్గొంటారు. కుటుంబ సభ్యుల వలన ప్రోత్సాహము లభిస్తుంది. వ్యక్తిగత సంభాషణల ద్వారా, ప్రత్యర్థుల రహస్య కార్యకలాపములు బయట పడతాయి. మీ వృత్తి యందు చేసిన పొరపాటుకు సంజాయిషీలను చెప్పుకోవలసి రావచ్చును. నూతనముగా చేపట్టే సంస్థలకు రాజకీ నాయకుల సహాయము లభిస్తుంది. ప్రయాణములను చేయునప్పుడు తగు జాగ్రత్తలను పాటించండి. భాగస్వాములు కలిగించే ఆటంకములను మీ నేర్పుతో తప్పించుకుంటారు. సంతాన వివాహ విషయముగా చేసే ప్రయత్నములు లాభిస్తాయి. మీ గురించి చెడుగా ప్రచారమును చేసే సహోద్యోగులకు దూరముగా మెలగండి ఎంతో శ్రమించి, సంపాదించుకున్న సొమ్ము కుటుంబ అవసరములకు చాలక పోవచ్చును. గ్రహణ దోష పరిహార శాంతి చేయించండి. అష్టమూలికా గుగ్గిలంతో నిత్యం ధూపం వేయండి, సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించండి,

**2013 : అక్టోబరు : –** సంతాన విషయములలో ప్రత్యేక శ్రద్ధను వహిస్తారు. పొదుపు చేసిన ధనమును, పరపతిని మీరు వినియోగిస్తార వ్యాపార సంబంధమైన నూతన ఒప్పందములలో కొన్ని మార్పులకు మీరు అంగీకరించని కారణముగా అగ్రిమెంట్స్ వాయిదా పడతాయి. ప్రత్యర్థి వర్గములోని గ్రూప్ రాజకీయములను అనుకూలముగా మలచుకుంటారు. ఈ విషయములో కుటుంబ సభ్యుల

www.mulugu.com

సహకారము సంతృప్తిని కలిగిస్తుంది. నిష్కారణముగా...ముఖ్య వ్యక్తులను, ఆత్మీయులను గౌరవించక మానసికముగా దూరము చేసికోకండి. ఎదుటి వారి భావములను గౌరవించక పోవుట..తదుపరి విషయము ముందుగా వారు చెప్పినట్టి విషయములను, సంగ్రహముగా వినండి.! " మీ వలన...శుభకార్యములు-వాయిదా పడ్డాయ"న్న నిందలను రాకుండా జాగ్రత్త వహించండి! అతిగా స్వజనుల స్వంత విషయములలో జోక్యం చేసుకొని సలహాలను ఇచ్చుట వలన మీ ప్రమేయము లేకుండానే మీరు పరోక్షముగా శత్రు వర్గమును పెంచుకుంటారు. మీ మిత్ర వర్గమునకు శత్రువులైన వారందరికీ మీరూ శత్రువుగానే ఉండవలసిన అవసరము లేద"ని గ్రహించండి. విదేశీయానము అనుకూలిస్తుంది. గృహ మార్పుల విషయములలో ప్రతిభ కన్నా అదృష్టమే కలిసి వస్తుంది. అవకాశమున్న మేరకు తగినంత కృషిని చేయకపోయినా....వృత్తి ఉద్యోగ వ్యాపార విద్యా రంగములలో ఫలితములు మంచిగానే ఉంటాయి. కృషి, క్రమశిక్షణలు మరింత మేలును కలుగజేస్తాయి. మూఢమి వల్ల కొన్ని ప్రయోజనాలకు ఇబ్బంది కలుగుతుంది. రుద్ర కవచం పారాయణ చేయండి.

**2013: నవంబరు: -** వ్యాపారములో చేసిన మార్పులు, ప్రచారము సత్ఫలితములనిస్తాయి. వాహన సౌఖ్యము ఏర్పడుతుంది. స్థిరాస్తులను కొనుగోలు చేసే ఆలోచనలు ఫలిస్తాయి. మాటలను కటువుగా ఉపయోగించే వైఖరి,ఆలోచించకుండా... వెంటనే సమాధానమును చెప్పడం, శక్తిని పరిశీలించుకోకుండా వాగ్దానములను చేయుటవలన కొన్ని చేదు అనుభవములను తప్పవు. వచ్చిన ధనమును పొదుపు చేయుటకు ప్రయత్నిస్తారు. ఖర్చులను తగ్గించు విషయములో పూర్తిగా వైఫల్యమును పొందుతారు, కొన్ని దుబారా ఖర్చులు రహస్య ఋణములు, దానములు తప్పవు. ఐనా ఆదాయము బాగుంటుంది. కాబట్టి ఈ విషయములు పెద్దగా ప్రభావమును చూపించలేవు. కరస్పాండెన్స్‌లు, సాంస్కృతిక కార్యక్రమములు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వైద్యవిద్య, మందుల వ్యాపారము, విదేశీ యత్నములు అనుకూల దిశలో పయనిస్తాయి. కొన్ని వాయిదాలతో కొన్ని ముఖ్య కార్యక్రమములకు తేదీలను నిర్ణయించుట.. విశేషమైన అదృష్టముగాక పోయినా...." కృషి-ఫలిస్తుంది. దైవము-అనుగ్రహించాడు. మానవత్వము అక్కడక్కడ మిగిలి ఉన్నది" అని రుజువవుతుంది. నిత్యమూ...నాగ సింధూరమును ధరించండి.! అనుకూల ఫలితములను పొందండి.

**2013 : డిశంబరు : -** గృహ సంబంధమైన విషయములు అనుకూలముగా, ప్రోత్సాహకరముగా అభివృద్ధికరముగా ఉంటాయి. ఇరుగు-పొరుగు వారితో...భేదాభిప్రాయములు జీవితములో చెప్పుకోదగిన సంఘటనలు కాకపోయినా.... ఈ తగాదాలకు, కొన్ని అసౌకర్యములకు వెఅచి, జీవితములో.... కొన్ని ముఖ్య నిర్ణయములను చేయుటకు ఉపక్రమిస్తారు. స్థిరాస్తులను గూర్చి గృహయోగ్యతను గూర్చి... చింతించ నక్కరలేదు. అవకాశములు వాటికవే కలసి వస్తాయి. కుటుంబ ప్రతిష్ఠ, వ్యక్తిగత సామర్థ్యము, మంచితనములు ఇవి మీకు ఎంతగానో ఉపయోగపడతాయి. స్పెక్యులేషన్‌లో నష్టపోకుండా జాగ్రత్త పడుటయే...మీకు పరోక్షమైన లాభము! క్లిష్ట సమయములో ఎవ్వరి వద్దనూ... చెప్పుకోదగిన స్థాయిలో ధనము లేనప్పుడు మీ వద్ద ఉన్న ధనము గొప్ప అవకాశమును అందిస్తుంది. సాంకేతిక, వైద్య రంగములలో వినూత్నమైన మీ ఆలోచనలు ప్రజాదరణను, ప్రభుత్వ ఆమోదమును పొందుతాయి.తెల్ల జిల్లేడు వత్తులతో అష్టమూలికా తైలముతో, దీపారాధనమును చేయుట, నాగసింధూరమును ధరించుట చాలా మంచిది.

www.mulugu.com